మైసూర్ వాసుదేవాచార్య



మైసూర్ వాసుదేవాచార్య కీర్తనలు

అకారాది సూచిక

రాగాది సూచిక

023. గురుకృపలేక శ్రీహరికృప గల్గునా (పుష్పలతా – త్ర్యశ్ర రూపక)

024. గురురాఘవేంద్ర మనిశం భజే (కాంభోజి – చతురశ్ర త్రిపుట)

025. చింతయేహం జానకీకాంతం సంతతం (మాయామాళవగౌళ – త్ర్యశ్ర రూపక)

026. జనార్దనం సమాశ్రయేహం సతతం (చక్రవాక – ఖండ త్రిపుట)

027. జానకీ మనోహరం భజేహం (మాండ్ – చతురశ్ర త్రిపుట)

028. తరముగాదుర – రఘువర నీకిది (శహన – చతురశ్ర త్రిపుట)

029. త్రివిక్రమమహం భజే దేవదేవం (కాంభోజి – చతురశ్ర త్రిపుట)

030. దయతో నన్ను పాలింపవయ్య (సురటి – చతురశ్ర త్రిపుట)

031. దయలేక బ్రతికి ఫలమేమి రాముని (శ్రీరంజని – చతురశ్ర త్రిపుట)

032. దయలేదేమి రామ పూర్ణకామ (సింహేంద్రమధ్యమ – చతురశ్ర త్రిపుట)

033. దామోదరమనిశమాశ్రయేహం (శంకరాభరణ – చతురశ్ర త్రిపుట)

034. దాశరథే పాహిమాం దయాపయోనిధే సుగుణనిధే॥ (బిలహరి – త్ర్యశ్ర త్రిపుట)

035. దేవకీ తనయ – వాసుదేవ సదయమాం పాహి॥ (పుష్పలత – చతురశ్ర రూపక)

036. దేవాదిదేవ శ్రీవాసుదేవ (సునాదవినోదిని – చతురశ్ర త్రిపుట)

037. దేవి కమలాలయే తవపాదభక్తిం దేహి దేహి॥ (గరుడధ్వని – చతురశ్ర త్రిపుట)

038. దేవి రమే మామవాబ్ధితనయే (వసంత – చతురశ్ర త్రిపుట)

039. నన్ను బ్రోచుటకెవరున్నారు (శంకరాభరణం – చతురశ్ర త్రిపుట)

040. నన్ను బ్రోవగరాద వేగమె (మధ్యమావతి – చతురశ్ర త్రిపుట)

041. నమామి విద్యారత్నాకర గురువరమనిశం భృశం॥ (ధన్యాసి – చతురశ్ర త్రిపుట)

042. నమామ్యహం శ్రీతురగవదనం కేశవం (బిలహరి – చతురశ్ర రూపక)

043. నమోస్తుతే దేవి సరస్వతి (కల్యాణి – చతురశ్ర త్రిపుట)

044. నా చై విడవకురా – నామీద దయయుంచరా॥ (నాటకురంజి – చతురశ్ర రూపక)

045. నారాయణం నమతసంతతం (తోడి – చతురశ్ర త్రిపుట)

046. నినువినా నన్నుబ్రోచే వారెవరుర –రఘువర (భైరవి – చతురశ్ర త్రిపుట)

047. నిన్ను నమ్మితి శ్రీరామచంద్ర (నాటకురంజి – చతురశ్ర త్రిపుట)

048. నిన్నే నమ్మితినయ్య శ్రీరామ॥ (సింహేంద్రమధ్యమ – మిశ్రచాపు)

049. నిన్నేశరణంటినయ్య – నీరజాక్ష (ధేనుక – చతురశ్ర త్రిపుట)

050. నిమిషమైన శ్రీరామ యనరాద — నిత్యముగాదీ మానవ జన్మము॥ (సామ – చతురశ్ర త్రిపుట)

051. నీ పాదములే నమ్మితినయ్య (సరసాంగి – చతురశ్ర త్రిపుట)

052. నీకభిమానము లేద రామ నాపై (కోకిలప్రియ – చతురశ్ర త్రిపుట)

053. నీకెంత నిర్దయ రామ నాపై (భవప్రియ – చతురశ్ర త్రిపుట)

054. నీకెందుకు దయరాదు రామ నీరజాక్ష (సింహేంద్రమధ్యమ – చతురశ్ర త్రిపుట)

055. నీకేల దయరాదు రామచంద్ర (కథనకుతూహల – చతురశ్ర త్రిపుట)

056. నీదయ ఎటుల గల్గునో రామ (శంకరాభరణం – చతురశ్ర త్రిపుట)

057. నీపాదములను నమ్మితినయ్య (నాయకి – ఖండజాతి ఆట)

058. నీవేగతియని నిన్ను నెరనమ్మితి నీరజాక్ష కృష్ణ॥ (కల్యాణి – చతురశ్ర త్రిపుట)

059. నెరనమ్మితి నీవేగతి (చక్రవాక – చతురశ్ర త్రిపుట)

060. నేరమేమి నాపై నీరజాక్షరామ (తోడి – చతురశ్ర త్రిపుట)

061. పరాత్పర రఘువర నిన్ను నెరనమ్మితిర పరమదయాకర (తోడి – చతురశ్ర త్రిపుట)

062. పరిపాహిమాం పరవాసుదేవ (జనరంజని – చతురశ్ర త్రిపుట)

063. పరిపాహిమాం పరవాసుదేవ (జగన్మోహిని – చతురశ్ర త్రిపుట)

064. పరిపాహిమాం శ్రీదాశరథే (శుభపంతువరాళి – చతురశ్ర త్రిపుట)

065. పరిపాహిమాం శ్రీరఘుపతే (కన్నడ – చతురశ్ర త్రిపుట)

066. పరిపాహిమాం శ్రీరామచంద్ర (కమలామనోహరి – చతురశ్ర త్రిపుట)

067. పరిపాహిమాం శ్రీహృషీకేశ (ధన్యాసి – చతురశ్ర త్రిపుట)

068. పరిపాహిరామ పరిపూర్ణకామ (రామప్రియ – చతురశ్ర త్రిపుట)

069. పరులనువేడి నే పామరుడైతిని (నాగస్వరావళి – చతురశ్ర త్రిపుట)

070. పలుకదేమిర రామ నాతో (దేవమనోహరి – చతురశ్ర త్రిపుట)

071. పాలయమాం – పరమేశ్వర – శంకర (కేదారగౌళ – చతురశ్ర త్రిపుట)

072. పాలయాశుపద్మనాభ (హంసధ్వని – చతురశ్ర రూపక)

073. పాలితభువన పతితపావన (బహుదారి – చతురశ్ర త్రిపుట)

074. పాహికృష్ణ వాసుదేవ (బేహాగ్ – చతురశ్ర రూపక)

075. పాహిమాం క్షీరసాగర తనయే (తోడి – చతురశ్ర త్రిపుట)

076. పురుషోత్తమ మాంపాలయ వాసుదేవ (సావేరి – చతురశ్ర రూపక)

077. ప్రణతార్తిహర మహం భజే శంకరం॥ (జంఝోటి – ఖండజాతి త్రిపుట)

078. ప్రణమత శ్రీమహాగణపతిం — పార్వతీ ప్రియసుతం (కానడ – చతురశ్ర త్రిపుట)

079. ప్రణమామి శ్రీ ప్రద్యుమ్నమహం (కీరవాణి – చతురశ్ర త్రిపుట)

080. ప్రణమామ్యహం శ్రీ సరస్వతీం (బిలహరి – త్ర్యశ్ర త్రిపుట)

081. ప్రణమామ్యహం శ్రీగౌరీసుతం (గౌళ – చతురశ్ర త్రిపుట)

082. ప్రణమామ్యహం శ్రీప్రాణనాథం నిరంతరం (రంజని – మిశ్ర త్రిపుట)

083. బాలం గోపాలమఖిలలోకపాలం సదాశ్రయామి॥ (భైరవి – చతురశ్ర త్రిపుట)

084. బ్రోచే వారెవరురర – నినువిన – రఘువర (కమాస్ – చతురశ్ర త్రిపుట)

085. బ్రోవరాద శ్రీవెంకటేశ నన్ను (వరుణప్రియ – చతురశ్ర త్రిపుట)

086. బ్రోవవమ్మ శ్రీచాముండేశ్వరి॥ (గౌరీమనోహరి – త్ర్యశ్ర రూపక)

087. భజ మాధవమనిశం — వాసుదేవం (హిందూస్థాని కాపి – చతురశ్ర త్రిపుట)

088. భజనసేయరాదా – ఓమనస — శ్రీరాముని॥ (ధర్మవతి – చతురశ్ర రూపక)

089. భజమానస శ్రీవాసుదేవం (మందారి – మిశ్ర చాపు)

090. భజమానస సరస్వతీం శుభచరితాం విధిదయితాం (శంకరాభరణం – చతురశ్ర త్రిపుట)

091. భజరే మానస శ్రీరఘువీరం (ఆభేరి – చతురశ్ర త్రిపుట)

092. భజామి సంతత మధోక్షజం శుభచరితం వాసుదేవం (అఠాణ – చతురశ్ర త్రిపుట)

093. భావయాచ్యుతం వాసుదేవం (పూర్వ కల్యాణి – చతురశ్ర త్రిపుట)

094. భావయేహం రఘువీరం – శ్రీకరం (బేహాగ్ – చతురశ్ర త్రిపుట)

095. మధుసూదన మహంభజేనిశం (నాటకురంజి – త్రిశ్ర త్రిపుట)

096. మనసా వచసా శిరసానిశం భజతదేవదేవం (బేగడ – చతురశ్ర త్రిపుట)

097. మమ హృదయే విహరదయాళో కృష్ణ (రీతిగౌళ – ఖండ త్రిపుట)

098. మరచితివేమోనన్ను – మరవకుర రామ (పూర్వకల్యాణి – చతురశ్ర త్రిపుట)

099. మరిమరివచ్చున మానవజన్మము (కాంభోజి – చతురశ్ర త్రిపుట)

100. మహాత్ములే తెలియలేరు నీ మహామహిమ రామ (ఋషభప్రియ – చతురశ్ర త్రిపుట)

101. మామవతు శ్రీసరస్వతీ (హిందోళ – చతురశ్ర త్రిపుట)

102. మామవమ్మృడజాయే మాయే (వసంత – చతురశ్ర త్రిపుట)

103. మామవాశుగోవింద (సామ – చతురశ్ర రూపక)

104. యదుకులవారిధిచంద్రౌ కృష్ణనృసింహాభిధాన విఖ్యాతౌ (రజతోత్సవ రాగమాలికా– చతురశ్ర త్రిపుట)

105. రాఘవేంద్ర గురుమానతోస్మి సతతం (దర్బార్ – ఖండ జాతి త్రిపుట)

106. రామం నమామి సతతం భూమిసుతా సమేతం॥ (వకుళాభరణ – చతురశ్ర రూపక)

107. రామ నీ దయరాద రవివంశాంబుధి సోమ॥ (భైరవి – మిశ్ర చాపు)

108. రామాభిరామ – మామవ శ్రీరామ॥ (మధ్యమావతి – త్ర్యశ్ర త్రిపుట)

109. రామే వసతు మనో మే – రాక్షసకుల భీమే॥ (సారంగ – చతురశ్ర రూపక)

110. రారా యని పిలిచితే – రావదేమిరామ (ఖరహరప్రియ – చతురశ్ర త్రిపుట)

111. రారా రాజీవలోచన రామ నన్ను బ్రోచుటకు (మోహన – చతురశ్ర త్రిపుట)

112. లంబోదర మవలంబే (కాంభోజి – చతురశ్ర రూపక)

113. వందేనిశమహం వారణవదనం (హంసధ్వని – చతురశ్ర త్రిపుట)

114. వరములొసగి బ్రోచే బిరుదు నీకుండగ (శుద్ధ సావేరి – చతురశ్ర త్రిపుట)

115. వరలక్ష్మి నమోస్తుతే (గౌరీమనోహరి – చతురశ్ర రూపక)

116. వామన మనిశం నమామ్యహం (నాయకి – చతురశ్ర త్రిపుట)

117. వాసుదేవ మనిశం నమామ్యహం (కానడ – ఖండ త్రిపుట)

118. శంకరి నిన్నే ఇక చాలా నమ్మితిని॥ (కామవర్ధని – మిశ్ర చాపు)

119. శంభోశంకర పాహిమాం (కేదారగౌళ – చతురశ్ర త్రిపుట)

120. శారదే పాహిమాం సరోరుహనిభపదే (యదుకుల కాంభోజి – చతురశ్ర త్రిపుట)

121. శివేపాహి శ్రీచాముండేశ్వరి (సురటి – ఖండ త్రిపుట)

122. శ్రీకేశవ మాం పాలయ (భైరవి – చతురశ్ర రూపక)

123. శ్రీచాముండేశ్వరి పాలయమాం కృపాకరి శంకరి (బిలహరి – చతురశ్ర త్రిపుట)

124. శ్రీధర పాహి దయాకర (జయంతిశ్రీ – చతురశ్ర రూపక)

125. శ్రీపురందర గురువరం భావయేహం (సరస్వతీ మనోహరి – మిశ్ర త్రిపుట)

126. శ్రీమదాది త్యాగరాజ గురువరం నమామ్యహం॥ (కల్యాణి – చతురశ్ర రూపక)

127. శ్రీమహాలక్ష్మీం భజేహం (ఫరజు – చతురశ్ర త్రిపుట)

128. శ్రీరమాదేవీ మామవతుసదా ముదా॥ (శంకరాభరణం–చతురశ్ర రూపక)

129. శ్రీరామచంద్రం భజరే మానస॥ (ఝాలవరాళి – చతురశ్ర త్రిపుట)

130. శ్రీవాసుదేవ – శ్రీకాంత మాం పాహి॥ (దేవగాంధారి – త్ర్యశ్ర రూపక)

131. శ్రీవాసుదేవ శ్రీరమణ మాం పాహి॥ (రామప్రియ – త్ర్యశ్ర రూపక)

132. శ్రీసరస్వతీం భగవతీం భజత (అఠాణ – మిశ్ర ఝంప)

133. శ్రీహరివల్లభే మాంపాహి (ఉదయరవిచంద్రిక – చతురశ్ర త్రిపుట)

134. సంకర్షణ మాంపాలయ (ఆభోగి – చతురశ్ర రూపక)

135. సతతం శ్రీవిష్ణుం ప్రణమామ్యహం (కల్యాణి – చతురశ్ర త్రిపుట)

136. రూపక పరాకేలనయ్య రామ (సామ – చతురశ్ర)

137. సిగ్గులేదు నాకించుకైన జూడ (బలహంస – చతురశ్ర త్రిపుట)

138. స్మరభూమిసుతాధిపతిం సతతం (మేఘరంజి – చతురశ్ర త్రిపుట)

139. స్మరరామచంద్రం స్మరసుందరం (శంకరాభరణం – చతురశ్ర త్రిపుట)

140. హరిని భజించే భాగ్యము దొరకునేమి? (శంకరాభరణం – ఖండ త్రిపుట)

141. హరే పరిపాహిమాం నరహరే (కేదార – చతురశ్ర త్రిపుట)

001. సారంగ - త్ర్యశ్ర రూపక

పల్లవి:

అనిరుద్ధ మాశ్రయే

మునివర్య వినుతం॥

అనుపల్లవి:

అనిమత్తబంధు మజ మనిలాత్మజనుతం

వినివేశితాపాంగ వనితాభిలషితం॥

చరణము(లు):

ద్యోవాహినీజనక దివ్యాంబుజ పదం

జైవాతృకాస్య మజదేవేశ వరదం॥

శ్రీవాసుదేవ మిభకైవల్య సుఖదం

సేవాపరోయది తద్దైవాభి మతదం॥

002. షణ్ముఖప్రియ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

అభిమానముతో నన్ను బ్రోవరాద

దీనబాంధవ శ్రీవాసుదేవ॥

అనుపల్లవి:

శ్రీనికేతన నీనామము ప్రేమతో

ధ్యానము సేయుట సుజ్ఞాన మొసగరాద॥

చరణము(లు):

వారిధిశయన వారిజలోచన

వారిత దుర్జన వరఖగవాహన॥

కరిమొరలిడ నీవు కరుణతో బ్రోవలేద

పరమపురుష నిన్నే నమ్మిన వాడ గద॥

003. కమాస్ – చతురశ్ర రూపక

పల్లవి:

ఇంతపరాకేలనయ్య

దంతిమోక్షదాయక నీకు॥

అనుపల్లవి:

ఎంతవేడుకొందు రమాకాంత

దాంత వినుత చరిత॥

చరణము(లు):

శ్రీధర పర వాసుదేవ

యాదవకులతిలక నాతో

వాద మేల పరమ పురుష

వేదశాస్త్ర తత్త్వజ్ఞులే॥

నీదుమహిమ తెలియలేరు

పాదములను నెరనమ్మితి॥

004. కల్యాణి – మిశ్ర ఝంప

పల్లవి:

ఇంతపరాఙ్ముఖమేల శ్రీరఘువర

ఇకనైన నామనవి వినరాద॥

అనుపల్లవి:

దాంతవినుత శ్రీజానకీకాంత నాదు

చింతదీర్చి వరములిచ్చి పరిపాలించుటకు॥

చరణము(లు):

నీవు భక్తవత్సలుడని నేనెంచి

నీవేగతియని నిన్ను నమ్మలేద॥

భావనాతీత నిరుపమామితవిభవ

దేవదేవ భవనుత శ్రీవాసుదేవ నీకు॥

005. కమాస్ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ఇందిరారమణ గోవింద

సుందరవదనారవింద మామవ॥

అనుపల్లవి:

మందరాద్రిధరాశ్రిత మందార

మందస్మిత ముకుంద శ్రీకర॥

చరణము(లు):

భాసుర యదుకులసంజాత

భూసురాది సకలలోక సన్నుత॥

వాసవాద్యమరసేవితచరణ

వాసుదేవ కంసాద్యరిహరణ॥

006. గమనశ్రమ - మిశ్ర చాపు

పల్లవి:

ఇదినీకు న్యాయమా శ్రీరామ

ఇదినన్నుబ్రోవ సమయముగాదా॥

అనుపల్లవి:

సదయుడు నీవని చాలనమ్మితె - నీ

హృదయము కరగదా - పరిపూర్ణకామ॥

చరణము(లు):

వారిజదళనేత్ర - వారిదనిభగాత్ర

వాతాత్మజనుత - వరమునివందిత॥

సురవైరి రావణాసురహర శ్రీకర

పరిహృతభవభయ పరవాసుదేవ॥

007. నాటకప్రియ – చతురశ్ర రూపక

పల్లవి:

ఇది సమయము బ్రోవరాదా యదుకులతిలక॥

అనుపల్లవి:

సదయహృదయ సర్వేశ మదనకోటిసుందర॥

చరణము(లు):

కరుణజేసి మును నీవే కరిరాజుని బ్రోవలేదా

మురహర మందరగిరిధర మురళీధర శ్రీకర

పరమ పురుష వాసుదేవ గరుడగమన గానలోల॥

008. కమాస్ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ఉపేంద్రమాశ్రయామి సంతతం

కృపాలవాల మిందిరాపతిం॥

అనుపల్లవి:

అపారవైభవం సుమభూషితం

ద్విపార్తిహరణం శ్రుతిభిరీడితం॥

చరణము(లు):

వాసుదేవమఖిల లోకశరణం

వాసవాదివందితవరచరణం॥

భాసమాన శారదేందువదనం

భాసురాబ్జదళ విశాలనయనం॥

009. నాటకురంజి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ఎంతని నే వర్ణింతునో

దంతివరద శ్రీవాసుదేవ॥

అనుపల్లవి:

చింతితార్థమిచ్చి బ్రోవరాద

దాంతవినుత పరమాద్భుత సుచరిత॥

చరణము(లు):

నీలరుచిరచికురజాల – కరధృత

శైల రమాలోల – గానలోల॥

బాలగోపాల దీనపాల

బాలుడై ధృవుని బ్రోవలేద॥

010. లతాంగి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

ఎంతనిర్దయ నామీద నీకు

దంతివరద శ్రీరుక్మిణీరమణ॥

అనుపల్లవి:

చింతితార్థదాయకుడనుచు దెలిసి

సంతతంబు నిన్నే నమ్మితి నయ్య॥

చరణము(లు):

వారిజాసనాది వినుతపాద నాదు

ఘోరపాపజాలమెల్ల దీర్చుటకు॥

వారిజాక్ష వాసుదేవ నీవుగాక

వేరెవ్వరున్నారయ్య బ్రోవవయ్య॥

011. బిలహరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ఎవరిని వేడను ఎవరిని పొగడను

భువనరక్షక రామ నినువినా నేను॥

అనుపల్లవి:

అవనిజా సౌమిత్రి భరత శత్రుఘ్న

పవనజ విభీషణాది వినుత సుచరిత॥

చరణము(లు):

సామజరాజుని ధ్రువుని ప్రహ్లాదుని

ప్రేమజేసి నీవే బ్రోవలేద మును॥

శ్యామసుందరగాత్ర సరసిజదళనేత్ర

కామితఫలద శ్రీ పరవాసుదేవ నే॥

012. కల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

కనికరముతో నన్ను బ్రోవరాద

కరివదన శ్రీవాసుదేవ నీవు॥

అనుపల్లవి:

సనక సనందనాది మునిజన చరణ

దినపతి కులాభరణ జానకీరమణ॥

చరణము(లు):

మునివర కౌశికాధ్వర పరిపాల

అనుపమ కుశలవగాన విలోల॥

దానవారి పరిపాల కనకమయచేల

దనుజ సంహరణలీల ఆనందకర శీల॥

013. సురటి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

కరుణాపయోనిధే దాశరథే మామవ సీతాపతే

కమనీయ రూపనిర్జితకామ రఘుకులసార్వభౌమ॥

అనుపల్లవి:

శరణాగతార్తి హరణానఘ సుగుణామరగణ తోషణ

హరిణాంక శేఖర వరకోదండ ఖండన ధురీణ॥

చరణము(లు):

సురవైరి రావణ మథన

వరయోగి మానస సదన

శరదిందు సన్నిభ వదన

పరిపాలితాఖిల భువన॥

014. నవరస కన్నడ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

కరుణించి నన్ను కాపాడు రామ

మరివేరె దిక్కెవరులేరు॥

అనుపల్లవి:

శరచాపధరాశ్రితపాపహర

ధరణీసుతావర మరవకుర॥

చరణము(లు):

పరమార్థమార్గము తెలియదు

పరమభక్తి జేసి సన్నుతించలేదు॥

శరణాగతరక్షక నీవెగద

పరవాసుదేవ భవభయముదీర్చు॥

015. బంగాళ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

కరుణించి బ్రోవరాదా

ధరణీసుతావర శ్రీరఘువీర॥

అనుపల్లవి:

శరచాపధరాశ్రిత మందార

పరిపూర్ణకామ రవికులసోమ॥

చరణము(లు):

పరమాత్మ నీవుధరలోను బుట్టి

సురవైరి రావణుని నిగ్రహించి॥

సురభూసురాదుల కెల్ల చాలా

పరితోషమిచ్చితివిగదా వాసుదేవ॥

016. హిందుస్తానికాపి – ఖండత్రిపుట

పల్లవి:

కలయే మమహృదయేత్వాం కమలాలయే

కలికలుషవిదూరవాసుదేవజాయే॥

అనుపల్లవి:

కలాపసుశోభిత సుందరకాయే కృపాలయే

కలాధరబింబసన్నిభసుఖప్రదచ్ఛాయే

కల్యాణ గుణనికాయే కలధౌతఖచితమణివలయే

కలభాషణప్రియే॥

చరణము(లు):

వారిజోద్భవాదిధ్యేయే వారిధితనయే

వారిజదళవిశాలనేత్రద్వయే వరేణ్యే॥

వారితభక్తసంతాపనిచయే విశ్వప్రియే

వారిజాభివ్యక్త మహోదయే సుహృదయే॥

వరముని నారదాదిహృన్నిలయే

వరవర్ణిని కుంకుమాద్యర్చనప్రియే

వరమందహాస శోభితాస్యే

వరుణాద్యష్ట దిక్పాలకాభివంద్యే॥

017. మాయామాళవగౌళ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

కలినరులకు నీమహిమ దెలుసున

కమలనయన వాసుదేవ మహానుభావ॥

అనుపల్లవి:

జలధిశయన జగజ్జన్మాదికారణ

జలజసంభవ భవేంద్రాది వందితచరణ॥

చరణము(లు):

సులలితమగు నీచరణము సోకగ

శిలయే యహల్యయై వెలయలేద మును॥

బలిని ప్రహ్లాదుని ధ్రువుని పాంచాలిని

సలుపలేదేమయ్య హలధరసోదర॥

018. కమలామనోహరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

కురుమే కుశలం కుంజరగమనే

కుందరదనే కుంజరనుత హరిమానస సదనే॥

అనుపల్లవి:

కురంగనయనే కోకిలగదనే

కుంభసంభవాది సన్నుతచరణే

కరుణారసపూర్ణే కమనీయ వదనే

కనక నూపురయుత చరణే॥

చరణము(లు):

పరమేశ్వర సంస్తుత జగదీశ్వర

పరవాసుదేవాతిశయ హృత్సుఖకరి

పరమేష్ట్యాది సురానందకరి

పరమాద్భుత జగల్లీలా లహరి

పరతత్త్వ ప్రతిపాదిత పరమ

పురుషార్థసాధన సంపత్ప్రదానకరి॥

019. హరికాంభోజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

కృపతోను నన్ను రక్షించుటకు

ఎప్పుడైన నీవేగతిగాద రామ॥

అనుపల్లవి:

అపరాధమెంతో జేసినావనుచు

అపుడు ఇపుడని జెప్పగ॥

చరణము(లు):

వాసుదేవ పరాత్మర నీదుమహిమ

శ్రీసరోజభవాదులె తెలియలేరు॥

దాసజనులపాపమెల్ల దీర్చుటకు

నీసమానమెవరయ్య బ్రోవవయ్య॥

020. కల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

కైలాసపతే మాంపాహి (భూ)

కల్యాణమూర్తే సదా నమస్తే॥

అనుపల్లవి:

శైలాధిరాజకన్యాపతే

కాలాభ్రనీలగళ కరుణానిధే (భూ)॥

చరణము(లు):

హరిణాంక శేఖర గంగాధర

గరపురీశ్వర గజచర్మాంబర॥

పరిపాలిత మునివర సుకుమార

పరవాసుదేవ సన్నుతి తత్పర॥

నిరుపమ నిజతాండవ పరితోషిత సురమునికిన్నరాది

భక్తనికర

దరహాసవదన పరమభక్త పార్థవరద శంభోశంకర (భూ)॥

021. ఖరహరప్రియ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

గానసుధారస పానముజేసే

మానవులే ధన్యులు ఈ భువిలో॥

అనుపల్లవి:

ఈ నరదేహము స్థిరమని తెలియక

గానలోలుని వాసుదేవుని మరవక॥

చరణము(లు):

యోగివరేణ్యుడైన నారదముని కృపతో

భాగవతాగ్రేసరుడని వెలసిన॥

త్యాగరాజుని మరి మహాత్ములను దలచుకొని

రాగ లయాదులను బాగుగ దెలుసుకొని॥

022. గంభీరనాట - చతురశ్ర త్రిపుట

పల్లవి:

గిరిజారమణ నతజనశరణ

కరుణారసపూర్ణ స్మరహర నాగాభరణ॥

అనుపల్లవి:

పరవాసుదేవారాధనధురీణ

కరధృతహరిణ కలిమలహరణ॥

చరణము(లు):

మహాపంచాక్షరీ మంత్రమూర్తే

మహాభక్తకౌంతేయనుతకీర్తే॥

మహాగణపతి గుహసేవితమూర్తే

మహాదేవ పరిహృతదీనజనార్తే॥

మహానంది భృంగ్యాది గంభీర

నాట్య ప్రదర్శక కైలాసపతే॥

023. పుష్పలతా - త్ర్యశ్ర రూపక

పల్లవి:

గురుకృపలేక శ్రీహరికృప గల్గునా

హరిమతమే గురుమతము గాదేమయ్య॥

అనుపల్లవి:

గురుకృపలేక భాస్కరతనూజునికి మును

కరగతమైన దివ్యాస్త్రములేమాయె॥

చరణము(లు):

గురుకృప గల్గిన సురపతి తనూజుని

పరమపురుషుడైన శ్రీవాసుదేవుడే॥

పరమాదరముగ పాలించెలేదా

దొరకునేమి కలినరులకీ భాగ్యము॥

024. కాంభోజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

గురురాఘవేంద్ర మనిశం భజే

కరుణాకరం కలిమలహరం॥

అనుపల్లవి:

శరణాగతావనతత్పరం

పరవాసుదేవార్చన పరం॥

చరణము(లు):

పరమాద్భుతామిత సచ్చరిత్రం

దరహాసశోభిత భవ్యవక్త్రం॥

పరతత్త్వ విదామగ్రేసరం

వరగానకలాబ్ధి సుధాకరం॥

025. మాయామాళవగౌళ - త్ర్యశ్ర రూపక

పల్లవి:

చింతయేహం జానకీకాంతం సంతతం

చింతితార్థ దాయక మనిలసుతనుతం

కాంతివిజిత దినపతిం దయాన్వితం॥

అనుపల్లవి:

దంతిసంతోషదం శ్రితదాంత బృందార్చితం

శాంతచిత్తం ముఖవిజితకాంత నిశాకాంతం॥

చరణము(లు):

పంకజాక్షం రఘువరం

కింకరజనహితకరం

కంకణాది భూషణధరం

శంకరచాపమదహరం॥

పంకజోద్భవాద్యమర

సంకట వినాశకరం

సంకర్షణం శ్రీకరం

శంఖచక్రధరం - వాసుదేవం హరిం॥

026. చక్రవాక – ఖండ త్రిపుట

పల్లవి:

జనార్దనం సమాశ్రయేహం సతతం

స్వనామకీర్తన కృతాదరజనహితం॥

అనుపల్లవి:

సనాతనాఖిల మునిజనార్చితం

దినాధినాథ సన్నిభం శుభచరితం॥

చరణము(లు):

రమేశమజభవేంద్రాది వందితం

సమీరసుత సుసేవితం గుణభరితం॥

సుమాస్త్ర సుందర మభిహతాహితం

శమాన్వితం వాసుదేవమఘరహితం॥

027. మాండ్ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

జానకీ మనోహరం భజేహం

భానువంశవనజ భాస్కరం॥

అనుపల్లవి:

దీనలోకపాలన చతురం

మౌనివర్య మానస విహారం॥

చరణము(లు):

భాసమాన వరశరచాపధరం

వాసవాదిబుధావనపరం॥

భూసురాదిసుఖదం పరాత్పరం

వాసుదేవ మానతార్తిహరం॥

028. శహాన - చతురశ్ర త్రిపుట

పల్లవి:

తరముగాదుర - రఘువర నీకిది

త్వరితముగ నన్ను - బ్రోవకుండేది॥

అనుపల్లవి:

సరసిజలోచన - సకలలోకావన

నిరవధిసుఖద - నీకెందుకు నిర్దయ నాపై॥

చరణము(లు):

కరిమొరలను విని - బ్రోవలేద - మును

పరమ భక్తుడైన - ప్రహ్లాదుని బ్రోవలేద॥

మురహర వాసుదేవ - మదన కోటి సుందర

వరమైన నీదు మహిమ - వర్ణింప నా తరమ॥

029. కాంభోజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

త్రివిక్రమమహం భజే దేవదేవం

సువిగ్రహం హరిం వాసుదేవం॥

అనుపల్లవి:

పవిత్రితోపలం ప్రథితవిభవం

రవిప్రభం పదనతానిలభవం॥

చరణము(లు):

ధరాత్మజార్చిత సరసిజ చరణం

సురాళి శమధనవరగణ శరణం॥

విరాధరావణ ఖరాది ఖల నిశి

చరాంతకం రఘుకులతిలకం॥

పురారి సురుచిరశరా సగౌరవ

నిరాసకం రతిపతి జనకం॥

030. సురటి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

దయతో నన్ను పాలింపవయ్య

దశరథకుమార నీవు॥

అనుపల్లవి:

వయసు నూరున్నది యని

వనజనాభ నిన్నే మరచితినయ్య॥

చరణము(లు):

వాసుదేవ నీవే గతి యనుచు నమ్మి

దాసవర్యులెల్ల ముక్తిపొందలేద॥

ఆశతోను ఒక నిమిషమైన నిన్ను

దాస భావముతో భజన సేయలేదు॥

031. శ్రీరంజని – చతురశ్ర త్రిపుట

పల్లవి:

దయలేక బ్రతికి ఫలమేమి రాముని

ధర్మాత్ముని ధరణిజా ప్రాణనాథుని॥

అనుపల్లవి:

వయసు శాశ్వతమని దెలిసి కాలుని

భయము లేక సదాదుర్వృత్తులైన మానవులు॥

చరణము(లు):

రాముని పరవాసుదేవుని నమ్మితె

కామిత ఫలములు కరగతమే గదా॥

ఈ మహిలో మహాత్ములకిది దెలుసును

శ్రీమదాది త్యాగరాజుడే సాక్షి గదా॥

032. సింహేంద్రమధ్యమ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

దయలేదేమి రామ పూర్ణకామ

దశరథనందన దశముఖమర్దన॥

అనుపల్లవి:

దయజేసి భక్తుల తాపముదీర్చిన

ధర్మాత్ముడనుచు బిరుదు నీకుండగ॥

చరణము(లు):

సరసిజ సంభవాది వినుతచరణ

నిరతము నిన్నే నమ్మితినయ్య॥

పరవాసుదేవ పరాత్పర శ్రీకర

నిరుపమ మహిమ నిన్నేమని పొగడుదు॥

033. శంకరాభరణ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

దామోదరమనిశమాశ్రయేహం

శ్రీమోదకరం శ్రితసురభూరుహం॥

అనుపల్లవి:

కౌమోదకీధరం వాసుదేవం

రామోపభోగనిరతం కేశవం॥

చరణము(లు):

శరణాగత పాండవ పరిపాలకం

వరనందగోపమోదదాయకం॥

సరసీరుహదళవిశాలనయనం

శరదిందునిభవదనం కంసదమనం॥

034. బిలహరి – త్ర్యశ్ర త్రిపుట

పల్లవి:

దాశరథే పాహిమాం దయాపయోనిధే సుగుణనిధే॥

అనుపల్లవి:

ఈశవినుత చరణారవింద ఇనకులాంబుధి చంద్ర

ఈశ చాపమదఖండనధురీణ సురమునిగణవినుత చరణ॥

చరణము(లు):

కుశలవగానలోల

కుశికాత్మజసవపాల

విశదీకృతజగల్లీల

దశరథవరబాల॥

ప్రశమితసురగణవైరిజాల

భృశమానతార్తిహరణశీల

శశినిభముఖ హిరణ్మయచేల

శ్రీశ వాసుదేవ దయాలవాల॥

034. పుష్పలత – చతురశ్ర రూపక

పల్లవి:

దేవకీ తనయ – వాసుదేవ సదయమాం పాహి॥

అనుపల్లవి:

దేవజగన్నాయక – శ్రీవర – నతశుభదాయక॥

చరణము(లు):

ఉరగశయన గరుడగమన

సరసిజ దళలోచన – పరమపురుష॥

పతితపావన – సురమునిగణ – తోషణ

శౌరే హరే మురారే – దురితారే – కంసారే॥

036. సునాదవినోదిని - చతురశ్ర త్రిపుట

పల్లవి:

దేవాదిదేవ శ్రీవాసుదేవ

కావుమయ్య నన్ను కరుణాలవాల॥

అనుపల్లవి:

ఈవేళ నాయారు శత్రులను

నీవే పారద్రోలి నిజభక్తుజేసి॥

చరణము(లు):

నే జేసిన పూజాఫలమో

నాపూర్వజుల పుణ్యఫలమో॥

శ్రీజానకీశ ఈజన్మమిచ్చి

నన్ను ధన్యునిగ భువిజేసితివి॥

037. గరుడధ్వని – చతురశ్ర త్రిపుట

పల్లవి:

దేవి కమలాలయే తవపాదభక్తిం దేహి దేహి॥

అనుపల్లవి:

దేవాసురాది సంపూజితే దివ్యాభరణభూషితే॥

చరణము(లు):

శ్రీవాసుదేవ హృదయ నివాసిని సేవక

జనాభీష్టదాయిని

భావనాతీత మహిమాన్వితే భవ్యాకృతి సంశోభితే॥

స్వరసాహిత్యము:

సర్వైశ్వర్య ప్రదాయిని సర్వపాప నాశిని

సర్వలక్షణ శాలిని సర్వలోక వ్యాపిని॥

038. వసంత – చతురశ్ర త్రిపుట

పల్లవి:

దేవి రమే మామవాబ్ధితనయే

దేవదేవ వాసుదేవజాయే॥

అనుపల్లవి:

పావన కనకాద్రివరనిలయే

దేవాదివినుత మహిమాతిశయే॥

చరణము(లు):

రాకాధీశ సన్నిభవదనే

రాజీవలోచనే గజగమనే॥

లోకానంద విధాయిని

లోకవిదిత కీర్తిశాలిని॥

అకారాది వర్ణస్వరూపిణి

తవకరుణా పూర్ణభక్తానాం॥

అనుపమ సౌభాగ్యదాయిని

అమందానంద సందోహదాయిని॥

039. శంకరాభరణం – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నన్ను బ్రోచుటకెవరున్నారు

సన్నుతాంగ శ్రీసీతారమణ॥

అనుపల్లవి:

కన్నతండ్రియు నీవె గద

నన్ను మరవకురాశ్రితవరద

నిన్నునమ్మినవాడగద నా

విన్నపంబు వినరాదా వాదా॥

చరణము(లు):

కరుణాకరాఖిలజగదాధార శ్రీరఘువర

పరనారీసహోదర పాపవిదూర పరాత్పర॥

కరశోభితచాపశరస్మరకోటిసుందర

సురమానస మోదకర పర వాసుదేవ శ్రీకర॥

040. మధ్యమావతి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నన్ను బ్రోవగరాద వేగమె

సన్నుతాంగ శ్రీసీతాపతే॥

అనుపల్లవి:

నిన్ను నమ్మినవాడని యెంచి నాదు

విన్నపంబు విని నిండుప్రేమతో॥

చరణము(లు):

జ్ఞాన భక్తి వైరాగ్యము గలిగి రాయి

ధ్యానమేమి జేసెనో దెలుపవయ్య॥

వానరేంద్రునిపై ప్రేమబుట్టలేద

గానలోల వాసుదేవ దేవదేవ॥

041. ధన్యాసి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నమామి విద్యారత్నాకర గురువరమనిశం భృశం॥

అనుపల్లవి:

శమాది సంపద్గుణగణభరితం బుధజనతోషణ నిరతం

రమాపతి ప్రియతమ మధ్వాగమాబ్ధి పారగమద్భుత చరితం॥

చరణము(లు):

పరమానుగ్రహ నిజపద సుస్థాపిత విద్యావారిధి తనయం

శరణాగత జనరక్షణ నిపుణం కరుణాపూరిత హృదయం॥

వరశిరోధిసంశోభిత తులసీదళమాలం సుందరకాయం

సరసగాన శిరోమణి వాసుదేవ గానాతిప్రియం॥

042. బిలహరి - చతురశ్ర రూపక

పల్లవి:

నమామ్యహం శ్రీతురగవదనం కేశవం

రమాసహితమమేయ మజనుతం వాసుదేవం॥

అనుపల్లవి:

ఉమేశనుతచరితం విమలస్ఫటికవర్ణం

సమీరసుతసుసేవిత మనంతగుణపరిపూర్ణం॥

చరణము(లు):

శ్రితజనవరమతిదాయినం భృతభువనం పీతవసనం

సితకరబింబవాసినం పతితపావనం మధుసూదనం॥

క్షితీశమరిహరణం శ్రుతితతిపరిపోషణం

ధృతాభరణమిభేంద్ర శరణం ఖగవాహనం॥

043. కల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నమోస్తుతే దేవి సరస్వతి

సుమాళి భూషితే సురవినుతే॥

అనుపల్లవి:

విమూఢమతిదాన విఖ్యాతే

రమేశ వాసుదేవ వినుతిరతే॥

చరణము(లు):

శరణాగత పరిపోషణ నిరతే

కరుణారస భరితే దరహాసితే॥

కరధృతవర వీణాదిశోభితే

సరసిజ సంభవదయితే మహితే॥

సరసిజవదనే సరోజనయనే

సురుచిర మరకతమణి రశనే॥

పరమవేద మంత్రాక్షరసదనే

నిరుపమ మంగళకర గదనే॥

044. నాటకురంజి – చతురశ్ర రూపక

పల్లవి:

నా చై విడవకురా – నామీద దయయుంచరా॥

అనుపల్లవి:

ఓ చరాచరాధారా

నీ చరణము నెరనమ్మితి॥

చరణము(లు):

దేవదేవ శ్రీవాసుదేవ

మహాదేవ వినుత

నావ్యథలను దీర్చుటకు

నీవుగాక వేరెవరు॥

భావుక ఫలదానచతుర

భువనమోహనాకార

దేవకీసుకుమార

బ్రోవవయ్య శ్రీకర॥

045. తోడి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నారాయణం నమతసంతతం

వారాశిశయనం

హీరాంగదయుతం॥

అనుపల్లవి:

మారారివినుతం మునిజనవినతం

ధారాధర నిభతనుం శుభచరితం॥

చరణము(లు):

వాసుదేవ మంబుజలోచనం

దాసవర్య పాపవిమోచనం॥

వాసవాద్యఖిలసురకృతనమనం

భాసురేందువదనం భృతభువనం॥

046. భైరవి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నినువినా నన్నుబ్రోచే వారెవరుర – రఘువర

నీ పదాంభోజము – నే విడజాల ||

అనుపల్లవి:

పన్నగారి వాహన – పాలిత వారణ

పతితపావన – వాసుదేవ – పన్నగశయన॥

చరణము(లు):

భూమిజా రమణ – నీ కెందుకు నిర్దయ

నీమహిమల నేనేమని పొగడుదు॥

శమధన నుతాశ్రిత కామితదాయక

కమలసంభవాది పూజిత – నిన్నె నెరనమ్మితి॥

047. నాటకురంజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

నిన్ను నమ్మితి శ్రీరామచంద్ర

సన్నుతాంగ నీవే గతిగద॥

అనుపల్లవి:

కన్నతండ్రి నాపై కరుణలేద రామ

నిన్ను సన్నుతింప నాతరమ॥

చరణము(లు):

నన్ను బ్రోవుమని ఎంతవేడిన నా

విన్నపంబు వినరాద నాతోవాద॥

పన్నగేంద్రశయన పతితపావన

నన్ను మరవకుర శ్రీవాసుదేవ॥

048. సింహేంద్రమధ్యమ - మిశ్రచాపు

పల్లవి:

నిన్నే నమ్మితినయ్య శ్రీరామ॥

అనుపల్లవి:

పన్నగేంద్రశయన పన్నగారి వాహన

పన్నగాచల భవ్యసదన ప్రపన్నార్తిహరణ నిపుణ॥

చరణము(లు):

పరమకృపాసాగర పరతత్త్వాధార

వరములొసగి బ్రోవవయ్య వాసుదేవ॥

నీరజనేత్ర నీరజనిభగాత్ర

గిరిరాజసుతావర శంకరసన్నుతిపాత్ర సచ్చరిత్ర॥

049. ధేనుక – చతురశ్ర త్రిపుట

పల్లవి: నిన్నేశరణంటినయ్య – నీరజాక్ష

నన్ను బ్రోవవయ్య – శ్రీరుక్మిణీ రమణ॥

అనుపల్లవి:

పన్నగేంద్ర శయన – పన్నగారి వాహన

పన్నగాచలవాస – వాసుదేవ – దేవాదిదేవ॥

చరణము(లు):

సురభూసురార్తిహరణ

కరుణాకరామితసుగుణ

శరదిందుసన్నిభవదన

పురవైరి మానసపదన॥

కరిరాజుని కృపతో

మునుబ్రోవలేద

నెరనమ్మినవారికి

నిత్యానందమిచ్చేవాడని॥

050. సామ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నిమిషమైన శ్రీరామ యనరాద – నిత్యముగాదీ మానవ జన్మము॥

అనుపల్లవి:

అమిత మహిమ గలవాడని రాముని

ఆ మహాదేవుడే – సన్నుతించుచుండగ॥

చరణము(లు):

హరిహర మంత్రమునకు – జీవవర్ణాత్మకుడు

సురరిపురావణుని నిగ్రహించినవాడు॥

పరమభక్తులనెల్ల పాలించువాడు

పరమపురుషుడతడె – వాసుదేవుడని దెలసి॥

051. సరసాంగి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీ పాదములే నమ్మితినయ్య

నీరజాక్షరామ నిత్యపూర్ణకామ॥

అనుపల్లవి:

అపరాధముల దీర్చి బ్రోచుటకు

వేరెవరయ్య దేవాదిదేవ॥

చరణము(లు):

నీ మనసు కరగదేమి శ్రీ

రుక్మిణీరమణ పరవాసుదేవ॥

సామజాది మహాభక్త బృందపాల

సామగానలోల సత్యధర్మపాల॥

052. కోకిలప్రియ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీకభిమానము లేద రామ నాపై

నీరజనేత్ర నీరదనిభగాత్ర॥

అనుపల్లవి:

ఓ కమలాసనాది వినుత చరణ

లోకరక్షక వాసుదేవ కృపాకర॥

చరణము(లు):

భూమిజా మానసాంభోరుహ భాస్కర

నీమహిమలు నేనేమని పొగడుదు॥

కామితార్థ ఫలదాన ధురీణ

ప్రేమతో బ్రోచె సమయ మిదేగద॥

053. భవప్రియ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీకెంత నిర్దయ రామ నాపై

నీరజాసనాది వినుత॥

అనుపల్లవి:

శ్రీకాంతవాసుదేవ దేవదేవ

శ్రితభక్తపాలన ధురీణ॥

చరణము(లు):

నిన్ను నమ్మినవాడని తెలియలేదా

కన్నతండ్రినీవేయని నమ్మలేదా॥

పన్నగశయనాశ్రితపాపహరణ

విన్నపంబుజేతు నన్నుబ్రోవరాదా॥

054. సింహేంద్రమధ్యమ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీకెందుకు దయరాదు రామ నీరజాక్ష

నిన్నే నమ్మిన నాపై॥

అనుపల్లవి:

రాకేందు నిభానన రామచంద్ర

సాకేతపురాధీశ సర్వేశ॥

చరణము(లు):

శరణాగత రక్షకుడనుచు నీదు

బిరుదులెల్ల నీవుమరచితి వేమో॥

ధీరాగ్రగణ్య ధరణిజారమణ

వరమీయవయ్య పరవాసుదేవ॥

055. కథనకుతూహల – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీకేల దయరాదు రామచంద్ర

నిన్నే నమ్మలేద భక్తవత్సల॥

అనుపల్లవి:

రాకేందు నిభానన జానకీశ

సాకేత పురాధీశ సర్వేశ॥

చరణము(లు):

నిగమార్థసార నిత్య నిర్వికార

నగరాజధర అనంతావతార॥

యోగీశ్వర శ్రీధర వాసుదేవ

పగలురేయి నిన్నే పొగడుచుండగ॥

056. శంకరాభరణం – చతురశ్ర త్రిపుట

పల్లవి: నీదయ ఎటుల గల్గునో రామ

నీరజ లోచన నిరుపమ సుగుణ॥

అనుపల్లవి:

ఆదరముగ నీపాదమునమ్మిన

సాధులవలె భవ బాధలేక యుండుటకు ||

చరణము(లు):

మందరధర గోవింద నీవేగతి

ముందువెనక తోచగ నిన్ను నమ్మితి

కుందరదన శరదిందు నిభానన

సింధుశయన సురబృందవందిత నాపై॥

సామజవరద నిన్నేమని పొగడుదు

కామజనక నీకెందుకు నిర్దయ

శ్రీమనోహర కనకాంబర గిరిధర

శ్యామసుందర సుగుణాకర నామీద॥

దాసజనుల పరితాపములెల్లను

వేసరక దీర్చేవాడు నీవేగద

వాసుదేవ జగదీశ జనార్దన

భాసుర మణిమయభూష మంజులభాష॥

057. నాయకి – ఖండజాతి ఆట

పల్లవి:

నీపాదములను నమ్మితినయ్య

శ్రీపార్థసారథి నీవేగతియని॥

అనుపల్లవి:

నాపాపజాలమెల్ల దీర్చి

కాపాడుట కెవరున్నారయ్య॥

చరణము(లు):

వాసుదేవ వనజాయత లోచన

వాసుకిశయన వరఖగవాహన॥

నీసాటిదైవ మెవరనిగాన

ఓసాధుజనజీవన నిజముగ॥

058. కల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నీవేగతియని నిన్ను నెరనమ్మితి నీరజాక్ష కృష్ణ॥

అనుపల్లవి:

నీవేపాంచాలిని ప్రహ్లాదుని బ్రోవలేద శ్రీవాసుదేవ॥

చరణము(లు):

నీవనాదరణ జేసితె

యెవరు నన్నుబ్రోచే వారు॥

దేవదేవ శ్రీరుక్మిణీరమణ

జీవలోకరక్షణ ధురీణ॥

059. చక్రవాక - చతురశ్ర త్రిపుట

పల్లవి:

నెరనమ్మితి నీవేగతి

ధరణీసుతా వరరామ నిన్నే॥

అనుపల్లవి:

పరిపూర్ణ కటాక్షముతోను నన్ను

కరుణించుట కిదే సమయమని॥

చరణము(లు):

నన్ను బ్రోచుట నీకెంత భారము

నావిన్నపంబు వినరాద నాతో వాదా॥

కన్నతండ్రి నీవే గద

సన్నుతాంగ శ్రీవాసుదేవ సదా॥

060. తోడి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

నేరమేమి నాపై నీరజాక్షరామ

భారమేమినీకు నన్నుబ్రోచుటకు॥

అనుపల్లవి:

నేరమెంచకనె దయచేసి నీవు

క్రూరుడైన కాకాసురుని బ్రోవలేద॥

చరణము(లు):

అంతరాత్మ నాదు చింతదీర్చుమని

ఎంతవేడుకొందు పంతమేలనాతో॥

చింతితార్థమిచ్చే విభుడు నీవేగదా

దంతివరద శ్రీకాంత వాసుదేవ॥

061. తోడి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరాత్పర రఘువర నిన్ను నెరనమ్మితిర

పరమదయాకర

సరోజభవముఖ సురేహితార్థద గిరీశ సురుచిర

శరాసమదహర॥

అనుపల్లవి:

శిరీష సన్నిభ శరీరశోభిత ధర్మాత్మజా మనోహర

నరేంద్ర దశరథ సుకుమార నన్ను మరవకుర

ఇంతపరాకేలర॥

చరణము(లు):

నీవేగతిగాద నీదయలేద శ్రీవాసుదేవ

దేవాదిదేవ భవనుత మహానుభావామిత విభవ॥

ఈవేళ నామొరలను వినరాద మునిజననుతపాద

రావణాదిరిపుమథన రక్షిత భువన పవనతనయ

నిత్యానందద॥

062. జనరంజని – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం పరవాసుదేవ

కరుణాలవాలాశ్రిత మందార॥

అనుపల్లవి:

కరిరాజ సన్నుత సచ్చరిత్ర

ధరణీసుతావర శ్రీకర॥

చరణము(లు):

వనజాసనాది సురవందిత

సనకాదియోగి జనార్చిత॥

ఇనవంశసుధాంబుధి పూర్ణచంద్ర

ఘనసన్నిభాంగ శ్రీరామచంద్ర॥

063. జగన్మోహిని – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం పరవాసుదేవ

వరగానలోల మహానుభావ॥

అనుపల్లవి:

సురబృందవంద్య దేవాదిదేవ

పరిపాలితాశ్రితపాండవ॥

చరణము(లు):

రాగాదిమోహతిమిరాబ్జమిత్ర

గాంగేయసన్నుత సచ్చరిత్ర॥

నాగేంద్రఫణార్పిత పాదపద్మ

యోగీంద్ర మానస వరసద్మ॥

064. శుభపంతువరాళి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం శ్రీదాశరథే

పరవాసుదేవ మహానుభావ ||

అనుపల్లవి:

ధరణీసుతామానసవిహార

ధర్మార్థకామమోక్షాధార॥

చరణము(లు):

సాకేతపురాధీశ సర్వేశ

సత్యధర్మపాలక స్వప్రకాశ

రాకాసుధాకరనిభానన

రాజీవనయన రక్షితభువన॥

065. కన్నడ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం శ్రీరఘుపతే

సరసీరుహాక్ష సీతాపతే॥

అనుపల్లవి:

సురవైరి రావణహర కృపాకర

వాసుదేవ దీనమందార॥

చరణము(లు):

రాకేందుసన్నిభవదన శ్రీ

సాకేతపురాధీశ తోషితేశ॥

నాకేశ ముఖామరపాలక

లోకేశ సర్వార్థదాయక॥

066. కమలామనోహరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం శ్రీరామచంద్ర

ధరణీసుతా హృత్కుముద చంద్ర॥

అనుపల్లవి:

కరుణాకరానఘ సుగుణసాంద్ర

పరితోషితాఖిల సన్మునీంద్ర॥

చరణము(లు):

సరసీరుహదళనేత్ర శ్రీకర వాసుదేవ పరాత్పర

సురవైరి రావణముఖ నిశాచరనాశకరామరమోదకర॥

067. ధన్యాసి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిమాం శ్రీహృషీకేశ

కరివదన వాసుదేవ సర్వేశ॥

అనుపల్లవి:

దురితౌఘశైల కులిశేందిరేశ

పరితోషితేశ రుచిరాళికేశ॥

చరణము(లు):

వరశంఖ చక్ర పరిశోభితకర

సరసీరుహాక్ష కంసాద్యరిహర॥

కరవీరకుందసుమ హారధీర

సురబృంద వినుత పరమోదార॥

068. రామప్రియ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరిపాహిరామ పరిపూర్ణకామ

సురసౌఖ్యకామ సురవైరిభీమ॥

అనుపల్లవి:

సరసీరుహాక్ష వరదానదీక్ష

శరదిందువదన వరసింధుశయన॥

చరణము(లు):

కుశికాత్మజాధ్వరపాలక

దశరథతనూజ రఘునాయక॥

నిశిచరకులేశ దశవదనహర

సుశరీరవాసుదేవ శ్రీకర॥

069. నాగస్వరావళి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

పరులనువేడి నే పామరుడైతిని

పరమపురుష వాసుదేవ దయానిధే॥

అనుపల్లవి:

సరసిజభవ భవాదివినుతచరణ

సరసిజలోచన సాగరశయన॥

చరణము(లు):

సరగున మును కరిరాజుని బ్రోవలేద

కరుణతో ధ్రువుని ప్రహ్లాదుని బ్రోవలేద॥

శరణరక్షక నీదు బిరుదుని మరవక

వరములొసగి నన్ను పాలింపవయ్య॥

070. దేవమనోహరి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

పలుకదేమిర రామ నాతో

పలికితె నీదేమి సొమ్ములు పోవునా॥

అనుపల్లవి:

జలజసంభవ భవాద్యమరవినుతపద

జలజనయన నీవు సుముఖుడై వేగమె॥

చరణము(లు):

నిరవధి సుఖదాయకుడని దెలిసి నే

నే నిరతము నిజముగ నమ్మియుండగ॥

మరచితివేమో మరవకురా రామ

గరుడగమన వాసుదేవ దయానిధే॥

071. కేదారగౌళ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పాలయమాం – పరమేశ్వర – శంకర

శైలసుతావర – శశధర శేఖర॥

అనుపల్లవి:

నీలకంధర – హర – పాలిత మునివర

ఫాలలోచన – కాలకాల – త్రిపురహర॥

చరణము(లు):

పరమకృపాకర దురిత విదూర

శరణజనాధార శంబరారిహర॥

వారణచర్మాంబర వరజాహ్నవీధర

పరమపురుష వాసుదేవ కృతాదర॥

072. హంసధ్వని - చతురశ్ర రూపక

పల్లవి:

పాలయాశుపద్మనాభ

నీలదేహపాలితేభ॥

అనుపల్లవి:

బాలకృష్ణ భక్త సులభ

కాలనేమి హర సుశోభ॥

చరణము(లు):

వాసుదేవగానలోల

భూసురావనైకశీల

భాసమానరత్నమాల

శ్రీసమేత సరసలీల॥

భాసురాళి నిభకుంతల

వాసవాదివిబుధపాల

శాసితాఖిలారిజాల

దాసపార్థపరిపాల॥

073. బహుదారి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పాలితభువన పతితపావన

పరవాసుదేవ పరిపాహిమాం॥

అనుపల్లవి:

కోలమీనాది చిత్రరూపధర

కాలాంబుదసన్నిభశరీర॥

చరణము(లు):

శంఖచక్రగదాధర శ్రీకర

శంకరసన్నుత సకలవేదసార॥

శ్రీకాంత శ్రితభక్తపాలక

శ్రీకృష్ణ పాండవపోషక॥

074. బేహాగ్ – చతురశ్ర రూపక

పల్లవి:

పాహికృష్ణ వాసుదేవ

దేహిసద్గతిం మాధవ॥

అనుపల్లవి:

ఈహితార్థద సువిభవ

ద్రోహికంసహర కేశవ॥

చరణము(లు):

కంధరాతల పరితోషిత

బంధురమణి భూషణశత

గంధవాహసుత పూజిత

సింధుశయన సుగుణభరిత॥

కుందకుసుమ సువిరాజిత

మందహాస సురవందిత

మందరాద్రి ధరమునినత

నందగోపసుత సుచరిత॥

075. తోడి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

పాహిమాం క్షీరసాగర తనయే

మోహనాంగ వాసుదేవజాయే॥

అనుపల్లవి:

దేహిమే ముదం మణిమయవలయే

గేహమావిశమామకంసదయే॥

చరణము(లు):

విరించి శర్వాది సంపూజితే

సరోజదళ నయన సంశోభితే

విరాజమానహేమ వసనయుతే

వరాభరణ భూషితె సుమహితే॥

దరహాసయుతే మునివినుతే

శరణగతేప్సిత కల్పలతే

నిరుపమ సౌందర్య పూరితే

నిఖిల కల్యాణ గుణభరితే॥

076. సావేరి – చతురశ్ర రూపక

పల్లవి:

పురుషోత్తమ మాంపాలయ వాసుదేవ

కరుణాకర కమలనయన దేవదేవ॥

అనుపల్లవి:

గరుడధ్వజ భార్గవీశ సరసిజభవ

పురుహూతాదిమవందితామితవిభవ॥

చరణము(లు):

భుజగాచలవాసనిరత సుగుణభరిత

గజపాలక నాశరహిత శుభదచరిత॥

నిజదాసనుతాభిలసిత మణిభూషిత

రజనీశముఖాంగదయుత దశరథసుత॥

077. జంఝోటి – ఖండజాతి త్రిపుట

పల్లవి:

ప్రణతార్తిహర మహం భజే శంకరం॥

అనుపల్లవి:

ఫణితల్ప వాసుదేవ భక్తాగ్రేసరం

ఫణిహార లసితకంధరం గౌరీవరం॥

చరణము(లు):

కరుణాకరం హరం చంద్రశేఖరం

గిరిశమీశ్వరం కరిచర్మాంబరధరం॥

సురగణపూజితచరణం త్రిపుర

హరణం పదనత మృకండుసుతశరణం

స్మరహర మినశశి కృశానునయనం

తోషితార్జునం మునిజనకృత నమనం॥

078. కానడ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ప్రణమత శ్రీమహాగణపతిం – పార్వతీ ప్రియసుతం

ప్రణత జనాభీష్ట ఫలదం – పరమేశ్వర లాలితం॥

అనుపల్లవి:

మణిగణశోభిత దివ్యాభరణ భూషితం –

మునివినుతం

ఫణిపతి తల్ప శ్రీవాసుదేవ సంప్రీణితం॥

చరణము(లు):

భారత లేఖన చతురం భక్తజన స్వాంతమందిరం

వారణ వదనం – ధృతమోదకం –

వరపాశాంకుశధరం॥

భూరికృపాసాగరం – తారాధీశగర్వహరం

సురగణ సేనాపతి కుమార సహజం – శ్రీకరం॥

079. కీరవాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ప్రణమామి శ్రీ ప్రద్యుమ్నమహం

గుణపూర్ణమజార్చిత విగ్రహం॥

అనుపల్లవి:

తృణబిందు మునీడిత విగ్రహం

రణధీర మరాతిమదాపహం॥

చరణము(లు):

భాసురాంగదాది విభూషితం

భాసమాన మంజుల కేశజాతం॥

దాసపార్థసూతం దయయాన్వితం

వాసుదేవమిభేంద్ర సువందితం॥

080. బిలహరి – త్ర్యశ్ర త్రిపుట

పల్లవి:

ప్రణమామ్యహం శ్రీ సరస్వతీం

మణినూపురాది విభూషితాం॥

అనుపల్లవి:

అణిమాదిసిద్ధి దాయినీం

ప్రణతార్తిభంజనీం నిరంజనీం॥

చరణము(లు):

వరగాన కలానిపుణాం

దరహాసయుతాం వాణీం॥

సురవంద్యభవ్య చరణాం

పరవాసుదేవ కృపాపూర్ణాం॥

081. గౌళ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

ప్రణమామ్యహం శ్రీగౌరీసుతం

ఫణితల్పవాసుదేవ భక్తం సతతం॥

అనుపల్లవి:

గణనాథ మమర బృందసేవితం

ఫణిహారభూషితం మునివరవందితం॥

చరణము(లు):

ధృతచారుమోదకం గజముఖం

సితకరామితగర్వ భంజకం॥

నతలోక సంతోష దాయకం

శ్రితభక్తపాలకం సిద్ధివినాయకం॥

082. రంజని - మిశ్ర త్రిపుట

పల్లవి:

ప్రణమామ్యహం శ్రీప్రాణనాథం నిరంతరం

ప్రణతజనాభీష్టఫలప్రద శ్రీరామసేవాధురంధరం॥

అనుపల్లవి:

ప్రాణాపానవ్యానాద్యాఖ్య ముఖ్యప్రాణం

ప్రాణినాం ప్రాణభూతం

ప్రీణితాశేషపాత్రం భరద్వాజాది

వినుత భారతీకళత్రం॥

చరణము(లు):

అంజనాగర్భ సంభూత వీరాగ్రేసరం ని

రంజన శ్రీ వాసుదేవహృదయాగారం సు

మంజుల ముఖారవింద జానకీప్రియకరం రిపు

భంజన చతురం ఋగ్వేద సువిదిత మహిమాకరం॥

రంజనీరాగతోషితం

కుంజరాస్యాదివందితం

సంజీవనోజ్జీవిత సుమిత్రాసుతం॥

083. భైరవి – చతురశ్ర త్రిపుట

పల్లవి: బాలం గోపాలమఖిలలోకపాలం సదాశ్రయామి॥

అనుపల్లవి:

బాలేందుభూషణాదివినుతం సుగుణభరితం

నీలరుచిర కుంతలజాల శోభితం నిగమవేద్య

మహిమాన్వితం॥

చరణము(లు):

భవాబ్ధితారక మిభేంద్ర వరదం సమ్మోదిత నిజభక్తబృందం

భరద్వాజాదిసేవిత చరణం భవ్య వనమాలికాభరణం

దేవదేవమనంతావతారం దేవకీకుమారం పరాత్పరం॥

జీవేశ్వరం రుక్మిణీరమణం పురాణపురుషం

భూసురశరణం

శ్రీవాసుదేవం వరమందహాసవదనం జితమదనం

రవిశశినయనం పవనాత్మజ పరమానందదం

మధుమథనం॥

084. కమాస్ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

బ్రోచే వారెవరురా – నినువిన – రఘువర

నీ చరణాంబుజమును నే విడజాల కరుణాలవాల॥

అనుపల్లవి:

ఓ చతురాననాదివందిత నీకు పరాకేలనయ్య

నీ చరితము పొగడలేను నాచింతదీర్చి – వరములిచ్చి

వేగమె॥

చరణము(లు):

సీతాపతే నాపై నీ కభిమానములేద

వాతాత్మజార్చితపాద నామొరలను వినరాద॥

ఆతురముగ కరిరాజును బ్రోచిన వాసుదేవుడే నీవుగదా

నాపాతకమెల్ల పోగొట్టి గట్టిగ నా చెైబట్టి విడవక॥

085. వరుణప్రియ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

బ్రోవరాద శ్రీవెంకటేశ నన్ను

శ్రీవాసుదేవ శ్రితపారిజాత॥

అనుపల్లవి:

నీవ జీవులకు నిత్యరక్షకుడై

కావవేమి శ్రీకర దేవదేవ॥

చరణము(లు):

భక్తిరక్తి విరక్తుల నేనెరుగ

భక్తపాల నా చింతలెల్లదీర్చ॥

ముక్తయోగి వరాసక్తచిత్త వర

ముక్తిమార్గమును జూపివేగముగ॥

086. గౌరీమనోహరి - త్ర్యశ్ర రూపక

పల్లవి:

బ్రోవవమ్మ శ్రీచాముండేశ్వరి॥

అనుపల్లవి:

దేవదేవ శ్రీవాసుదేవ సహోదరి

దేవి కౌమారి కరుణాకరి శంకరి॥

చరణము(లు):

మహిషాసురాది రిపుమదవిభంజిని

మదనారి మానసోల్లాసిని॥

మహితాంగి గుహజనని

తుహినాద్రి నందిని

విహితమా నీవు నన్ను బ్రోవకుండేది॥

087. హిందూస్థాని కాపి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

భజ మాధవమనిశం – వాసుదేవం

భుజగాధిపతిశయనం – దేవదేవం॥

అనుపల్లవి:

అజరుద్రసురేశ వినుత చరణం

గజరాజ బలి ప్రహ్లాదాది శరణం॥

చరణము(లు):

మారజనకమంబుజనిభనయనం

నారదాదిమునిజనకృతనమనం॥

శూరమారీచరావణమథనం

శారదేందువదనం పరిభృతభువనం॥

088. ధర్మవతి – చతురశ్ర రూపక

పల్లవి:

భజనసేయరాదా – ఓమనస – శ్రీరాముని॥

అనుపల్లవి:

అజభవేంద్రాదినుతుని – సుజనావనలోలుని॥

చరణము(లు):

పరనారీ సహోదరుని – పరిపూర్ణకాముని

ధరణిజామనోహరుని – పరవాసుదేవుని॥

శరణజనాధారుని – సరసీరుహనేత్రుని

నిరవధి సుఖదాయకుని – పరమాత్ముని భక్తపాలుని॥

089. మందారి – మిశ్ర చాపు

పల్లవి:

భజమానస శ్రీవాసుదేవం

నిజభక్తభవాంబుధి భవ్యనావం॥

అనుపల్లవి:

అజరుద్రేంద్రాది దేవనాయకం

గజరాజేంద్ర మోక్షదాయకం॥

చరణము(లు):

సత్యభామాన్వితం సత్యభామాన్వితం

సత్యపాలనిరతం సతతం॥

నిత్యతృప్తమనఘం శ్రితపారిజాతం

నృత్తగీతాసక్తచిత్తం సతతం॥

090. శంకరాభరణం – చతురశ్ర త్రిపుట

పల్లవి:

భజమానస సరస్వతీం శుభచరితాం విధిదయితాం

నిజపాద పంకజ వినతాశ్రితజన పోషణ నిరతాం॥

అనుపల్లవి:

సుజనేష్టవేదసదనాం నిజపాణిధృత వరవీణాం

ద్విజరాజసన్నిభవదనాం గజరాజమంద గమనాం॥

చరణము(లు):

దేవదేవ శ్రీవాసుదేవ పరమానుగ్రహ భరితాం

భావనాతిదూర నిరుపమమహిమాతిశయ సమన్వితాం॥

భావరాగతాళాది సుమధుర సంగీత రసాస్వాదినీం

కైవల్యమార్గ బోధక సుప్రతిభా విశేషదాయినీం॥

091. ఆభేరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

భజరే మానస శ్రీరఘువీరం

భుక్తిముక్తిప్రదం వాసుదేవం హరిం||

అనుపల్లవి:

వృజిన విదూరం విశ్వాధారం

సుజన మందారం సుందరాకారం||

చరణము(లు):

రావణమథనం రక్షితభువనం

రవిశశినయనం రవిజారి మర్దనం||

రవిజాది వానర పరివృతం నరవరం

రత్నహార పరిశోభిత కంధరం||

మధ్యమకాల:

రవిశశి కుజబుధ గురుశుక్ర శనైశ్చర రాహుకేతునేతారం

రాజకుమారం రామం పవనజాప్తమవనిజామనోహరం||

092. అఠాణ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

భజామి సంతత మధోక్షజం శుభచరితం వాసుదేవం

గజేంద్రపూజిత పదాంబుజం గుణభరితం కేశవం॥

అనుపల్లవి:

అజాది నిర్జరవినుతం భృతనిజాశ్రితాఖిల యాదవం

వ్రజాంగనార్పితదృశం శశిముఖమజామిళ వరదం

అమితసువిభవం॥

చరణము(లు):

మురళీనినాద పరిమోహిత మృగపశుగణం

మునివరశరణం

కరశోభిత నిరుపమ మరకత మణికంకణం భవభయ

హరణం॥

నరకాసురాది సురరిపు కరికేసరిణం రుక్మిణీ రమణం

వరభీమపార్థ పాంచాలీ హృదయతోషణం

ధృతవిభూషణం॥

093. పూర్వ కల్యాణి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

భావయాచ్యుతం వాసుదేవం

దేవకీకృతనుతిం కేశవం॥

అనుపల్లవి:

శ్రీవరం హతసకలదానవం

జీవనేతారమమిత విభవం॥

చరణము(లు):

వారిజాసన ముఖసురవినుతం

వారిరాశి శాయినమఘరహితం॥

శౌరిమఖిలలోక సంపూజితం

భూరి కారుణ్యయుతం సుచరితం॥

094. బేహాగ్ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

భావయేహం రఘువీరం – శ్రీకరం

సేవకార్తిహరణ చతురం కరుణాకరం॥

అనుపల్లవి:

జీవనేతారం – జానకీమనోహరం

రావణాద్యరిహరం – రతిపతిసుందరం ॥

చరణము(లు):

వాసరాధిపతికుల సంజాతం

భాసమానమణిహారశోభితం॥

భూసురౌఘార్చితం – వాసవాది సన్నుతం

వాసుదేవం హరిం – వాతాత్మజావనరతం॥

095. నాటకురంజి – త్రిశ్ర త్రిపుట

పల్లవి:

మధుసూదన మహంభజేనిశం

మధురాధిపం వాసుదేవం భృశం॥

అనుపల్లవి:

విధుసన్నిభానన మిందిరేశం

యదువంశజ మఖిలలోకేశం॥

చరణము(లు):

ధరణీసురవర సుసేవితం

సరసీరుహ నయన సుశోభితం॥

మురళీధర మమరబృందనుతం

వరభక్తకుచేల సంపూజితం॥

096. బేగడ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

మనసా వచసా శిరసానిశం భజతదేవదేవం

సనకాదిమునిగణ శరణం నారసింహం వాసుదేవం॥

అనుపల్లవి:

వనజాసనాద్యభివందిత వరచరణం స్తంభ సముద్భవం

దినరాజకోటిసన్నిభం హతహిరణ్యకశిపుదానవం॥

చరణము(లు):

కరుణాన్వితం కల్యాణగుణభరితం

శరణాగత ప్రహ్లాద పోషణరతం॥

కరిరాజ పాంచాలీముఖనుత మిం

దిరాపతి మఘరహితం

సురరిపుభయానకాద్భుత చరితం

వరదివ్యవిభూషణ విలసితం॥

097. రీతిగౌళ – ఖండ త్రిపుట

పల్లవి:

మమ హృదయే విహరదయాళో కృష్ణ

మందరధర గోవింద ముకుంద॥

అనుపల్లవి:

మంథదామ సువిరాజిత శ్రీకృష్ణ

మందహాస వదనారవిందనయన॥

చరణము(లు):

యదుకులవారిధి పూర్ణచంద్ర

విదురవందితపాద గుణసాంద్ర॥

మదనజనక శ్రీకర మహానుభావ

సదయహృదయ శ్రీవాసుదేవ॥

098. పూర్వకల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

మరచితివేమోనన్ను – మరవకుర రామ

పరమపురుష – వాసుదేవ – పరాత్పర॥

అనుపల్లవి:

ధరణిజా మానసాంభోరుహ భాస్కర

సురరిపు రావణాద్యరిహర సుగుణాకర॥

చరణము(లు):

పతితపావన నీవేగతియని నిజముగ

సతతము నమ్మితి సరసిజలోచన॥

క్షితిపతి దశరథాత్మజ లక్ష్మణాగ్రజ

శ్రితజనాధారుడని నీబిరుదుండగ॥

099. కాంభోజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

మరిమరివచ్చున మానవజన్మము

మరవకవే మనసా శ్రీరఘురాముని॥

అనుపల్లవి:

పరవాసుదేవుని పరమభక్తులకు

నిరవధి సౌఖ్యము దొరకలేదేమి॥

చరణము(లు):

రాముని మహిమ నేనేమని పొగడుదు

ఆ మహాదేవుని భామకేదెలుసును॥

ఈ మహిలో మును రామదాసాదులను

భూమిజా రమణుడే ప్రేమతో బ్రోవలేద॥

100. ఋషభప్రియ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

మహాత్ములే తెలియలేరు నీ మహామహిమ రామ

మహానుభావాశ్రితమందార - ఏమిపొగడుదు నీదు

మహిమ॥

అనుపల్లవి:

మహీసుతామనోహర - మదనకోటిసుందర

మహాప్రభో నన్ను మరవకుర - కృపజేసి బ్రోవవయ్య॥

చరణము(లు):

కరధృతసురుచిర చాపశర

సురరిపుదశముఖనాశకర

పురహర కార్ముక దర్పహర

సురమునిమానసతోషకర॥

పరాంగనా సహోదర

పరమపురుషశ్రీకర

పరాత్పర వాసుదేవ

కరుణాసాగర॥

101. హిందోళ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

మామవతు శ్రీసరస్వతీ

కామకోటి పీఠ నివాసినీ॥

అనుపల్లవి:

కోమలకరసరోజ ధృతవీణా

సీమాతీత వరవాగ్విభూషణా॥

చరణము(లు):

రాజాధిరాజ పూజిత చరణా

రాజీవనయనా రమణీయవదనా॥

సుజన మనోరథ పూరణచతురా

నిజగళశోభిత మణిమయహారా॥

అజభవవందిత వాసుదేవచరణార్పిత

సకలవేదసారా॥

102. వసంత – చతురశ్ర త్రిపుట

పల్లవి:

మామవమ్మృడజాయే మాయే

మరకత మణివలయే గిరితనయే॥

అనుపల్లవి:

సోమకులజ జయచామ మహీపతి

కామిత ఫలదాయిని కాత్యాయని॥

చరణము(లు):

నారదాదిముని మానస సదనే

తారకాధిపతి సన్నిభవదనే॥

చారురత్నరశనే సురదనే

సారసలోచనే సామజగమనే॥

సూరిజనావన నిరతే లలితే

సారతరాగమ మహితే సుచరితే॥

భూరికృపాన్వితే సురగణవినుతే

మారజనక వాసుదేవ సహజాతే॥

103. సామ - చతురశ్ర రూపక

పల్లవి:

మామవాశుగోవింద

కోమలచరణారవింద॥

అనుపల్లవి:

సామజాదినుతముకుంద

శ్యామరుచిరచికురబృంద॥

చరణము(లు):

వాసుదేవవనజనయన

భాసురశరదిందువదన॥

శ్రీసమేతనతశమధన

భాసమానకనకవసన॥

104. రజతోత్సవ రాగమాలికా– చతురశ్ర త్రిపుట పుష్పలతా

యదుకులవారిధిచంద్రౌ కృష్ణనృసింహాభిధాన విఖ్యాతౌ

శ్రీచామరాజపుత్రౌ భగవానవతాదపారయా కృపయా॥

కేదారగౌళ

శశిశేఖర నిజభక్తౌ కుశలవ సదృశౌ సుశీలసంపన్నౌ

చామమహీపతి పుత్రౌ భవ్యచరిత్రౌ చిరాయ విజేయతాం॥

అఠాణ

వాణీచరణసరోజారాధన సంజాత సకల సద్విభవౌ

ధర్మస్థాపన చతురౌ విజయేతాం చామరాజ సుకుమారౌ॥

కల్యాణి

రజతోత్సవ పరితుష్టౌ - సుజనస్తోమావనే సదాసక్తౌ

చామమహీపతి తనయౌ - సుధియౌ సదయౌ సదాముదా

జయతాం॥

కాంభోజి

శ్రీమద్భారత భూతల చక్రాధీశాభిమాన పరిపూర్ణౌ

చామక్షితిపతితనయౌ సుఖినౌ భవతాం రమాపతేః కృపయా॥

★–★–★

105. దర్బార్ - ఖండ జాతి త్రిపుట

పల్లవి:

రాఘవేంద్ర గురుమానతోస్మి సతతం

నాగరాజ శయనాచ్యుతార్చనరతం॥

అనుపల్లవి:

రాగమోహాదిరహితం సుచరితం

స్వాగమాభిదాయక మధ్వగురుహితం॥

చరణము(లు):

శ్రీసుధీంద్ర గురుకరాబ్జ సంజాతం

వాసుదేవ పరమానుగ్రహ భరితం॥

భాసురవర తులసీమణిహార యుతం

భూసురాది వినుతం వాదీంద్రనతం॥

107. భైరవి – మిశ్ర చాపు

పల్లవి:

రామ నీ దయరాద రవివంశాంబుధి సోమ॥

అనుపల్లవి:

ఆ ముని సుదతిని మును నీవే బ్రోవలేద

ఆ ముని సవమును పాలించలేద॥

చరణము(లు):

రాకేందు నిభవదన సాకేత వరసదన

శ్రీకాంచన వసన శ్రీకర మృదుగదన॥

ఏకానేకమై వెలయు ఓంకార స్వరూప

లోకావనాతి చతుర శ్రీకాంత వాసుదేవ॥

106. వకుళాభరణ - చతురశ్ర రూపక

పల్లవి:

రామం నమామి సతతం భూమిసుతా సమేతం॥

అనుపల్లవి:

కామారి సమ్ముదితం శ్యామలతను మఘరహితం॥

చరణము(లు):

వాసవాది సంపూజిత భాసమాన వరచరణం

వాసుదేవ మఖిల జనోపాసిత మిభిశరణం॥

శాసితేంద్రతనుభవం నతశమధనతోషణం

భూసురార్తి భయహరణం శ్రితభక్తభవతరణం॥

108. మధ్యమావతి – త్ర్యశ్ర త్రిపుట

పల్లవి:

రామాభిరామ – మామవ శ్రీరామ॥

అనుపల్లవి:

రామ రవికులలలామ – రాక్షసకులభీమ

రామచంద్ర సుగుణసాంద్ర – శ్రీమానసాంబుధిచంద్ర॥

చరణము(లు):

పవనాత్మజ సంపూజిత – పరమాద్భుత నిజచరిత

దేవాదిదేవ మాధవ – శ్రీవాసుదేవ

సార్వభౌమ సత్యకామ – సర్వలోకవంద్య రామ॥

109. సారంగ – చతురశ్ర రూపక

పల్లవి:

రామే వసతు మనో మే – రాక్షసకుల భీమే॥

అనుపల్లవి:

శ్యామే జగదభిరామే – శ్రీమారుతి సేవ్యేసమే॥

చరణము(లు):

దశరథరాజకుమారే

సుశరాసన బాణధరే

దశకంధర వధశూరే

శ్రీశ వాసుదేవే పరే॥

కుశికాత్మజసవపాలే

కుశలవగాన విలోలే

దిశిదిశి దర్శితలీలే

భృశమాశ్రిత జనపాలే॥

110. ఖరహరప్రియ – చతురశ్ర త్రిపుట

పల్లవి:

రారా యని పిలిచితే – రావదేమిరామ

లోకాభిరామ – కోదండరామ – పట్టాభిరామ॥

అనుపల్లవి:

ఈరేడు లోకములలో – నీవలె శరణాగతరక్షకుడు

వేరెవరున్నారు – కరుణా జలనిధే తామసంబు

సేయక॥

చరణము(లు):

ఇలలో ఈకలిలో – జేసిన దెల్ల మరచితివేమో

అలనాడు నీవె రామదాసుని బ్రోవలేద॥

ఏలావతారమెత్తితివో – యేమేమి జేసితివో

ఈలాగని నిన్ను వర్ణింపలేను – వాసుదేవ బ్రోవు॥

111. మోహన – చతురశ్ర త్రిపుట

పల్లవి:

రారా రాజీవలోచన రామ నన్ను బ్రోచుటకు

ధీరాశ్రితజనమందార కరుణాపారావార॥

అనుపల్లవి:

ఏర నీ కరుణ గల్గని కారణమేమో గానర

మారారి వినుత శుభద సుచరిత

పరాత్పర ధరణిజా మనోహర॥

చరణము(లు):

నీవే నా విభుడని నిరతము నీ పాదములను నెరనమ్మితి

నీవాడని నన్ను కరుణించి ఈవేళ నాచై విడువకుర॥

దేవదేవ దశరథనృపనందన దశముఖాది

సకలరిపుగణహరణ

నీవనాదరణ సేయకుర పవనజాప్త శ్రీవాసుదేవ॥

112. కాంభోజి – చతురశ్ర రూపక

పల్లవి:

లంబోదర మవలంబే

అంబాసుతమహర్నిశం॥

అనుపల్లవి:

తుంబుర నారద వినుతం

లంబాలక మిభవదనం॥

చరణము(లు):

సురభూసుర సంవేవిత చరణ మఘవిదూరం

శరణాగతమందారం కరుణాసాగరం॥

హరిణాంకగర్వహరం ధీరం గుహసోదరం

వరపాశాంకుశధరం వాసుదేవ భక్తవరం॥

113. హంసధ్వని – చతురశ్ర త్రిపుట

పల్లవి:

వందేనిశమహం వారణవదనం

నందీశవాహన వరనందనం॥

అనుపల్లవి:

వందారుమండల విఘ్నవారణం

బృందారకాద్యభివందితచరణం॥

చరణము(లు):

భాసమానపాశాంకుశధరం

భూసురాళి పరిపాలనపరం॥

భాసురమణి భూషితకంధరం

వాసుదేవచరణార్చన తత్పరం॥

114. శుద్ధ సావేరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

వరములొసగి బ్రోచే బిరుదు నీకుండగ

సరగున నన్ను పాలింపరాద రామ॥

అనుపల్లవి:

ధరణిజా రమణ నీమహిమ వర్ణింప నా

తరముగాదు – నే పరులను వేడను॥

చరణము(లు):

ఓ కమలాసనాది వినుత సుచరిత

శ్రీకర తారక మంత్ర రూపాశ్రిత॥

లోకరక్షక వాసుదేవ దయాన్విత

నీకృపగల్గని కారణమేమయ్య॥

115. గౌరీమనోహరి – చతురశ్ర రూపక

పల్లవి:

వరలక్ష్మి నమోస్తుతే

వరదే నరహరి సుఖదే॥

అనుపల్లవి:

అరవిందలోచనే – అఘబృందమోచనే

అరుణాంబుజవర సదనే – అమరేంద్ర

నుతచరణే॥

చరణము(లు):

వాసుదేవ వినుతిరతే – వాసవాది వందితే

భూసురాది సేవితే – భాసురమణి భూషితే

దాసజన కల్పలతే – దరహాసితే సువృత్తే॥

116. నాయకి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

వామన మనిశం నమామ్యహం

సామజ పూజిత సువిగ్రహం శ్రీ॥

అనుపల్లవి:

శ్యామతనుమజభవేంద్రనుతం

రామమిలాత్మజయాసహితం శ్రీ॥

చరణము(లు):

కరధృత సురుచిరచాపశరం

ఖరముఖనిశిచరనాశకరం॥

వరభరతాదిమపోషపరం

నరవరం వాసుదేవ మఘహరం॥

117. కానడ – ఖండ త్రిపుట

పల్లవి:

వాసుదేవ మనిశం నమామ్యహం

భూసురాది నుతపదాంభోరుహం శ్రీ॥

అనుపల్లవి:

భాసమాన మణిభూషితదేహం

శ్రీసమేతమనఘం ఖగవాహం శ్రీ॥

చరణము(లు):

వారణార్తి హరణం సురశరణం

నారదాదిమునిజన సంతోషణం॥

శారదేందు వదనం భృతభువనం

మారజనక మహిపతివర శయనం॥

118. కామవర్ధిని - మిశ్ర చాపు

పల్లవి:

శంకరి నిన్నే ఇక చాలా నమ్మితిని॥

అనుపల్లవి:

పంకజాక్షి నీదు మహిమ పొగడుట నాతరమా

పంకజాననే ప్రణతజన శంకరి

శ్రీత్రిపురసుందరి॥

చరణము(లు):

కామజనక వాసుదేవ సహోదరి

శ్యామలాంగి శివహృదయోల్లాసిని॥

కామితార్థదాయిని కాత్యాయని

గౌరి కాచియున్న నన్ను కావవే జనని॥

119. కేదారగౌళ - చతురశ్ర త్రిపుట

పల్లవి:

శంభోశంకర పాహిమాం

జంభారి వినుత పాదాంభోరుహ॥

అనుపల్లవి:

అంభోధిరాజగర్వహరణ నిపుణ

కుంభోద్భవాది సకల మునిజన శరణ॥

చరణము(లు):

కరుణాకర - వాసుదేవమోదకర

పరమేశ్వర - గిరీశ - శివ పశుపతే॥

గిరిరాజబాలికా కరాంబురుహ

పరిపూజితాహిభూష చంద్రమౌళే॥

120. యదుకుల కాంభోజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

శారదే పాహిమాం సరోరుహనిభపదే

సారసాక్ష శ్రీవాసుదేవ కరుణాన్వితే వరదే॥

అనుపల్లవి:

నీరజాసనజాయే నిఖిలవిద్యాప్రదే

నారదాదిసకలమునివినుతే సురదే॥

చరణము(లు):

చారువీణాది సుశోభితకరే

హీరమణిహారలసితకంధరే॥

వారణేంద్రగమనే నతసురనికరే

వారిజేక్షణే రుచిరబింబాధరే॥

121. సురటి – ఖండ త్రిపుట

పల్లవి:

శివేపాహి శ్రీచాముండేశ్వరి

శ్రీరాజరాజేశ్వరి త్రిపురసుందరి॥

అనుపల్లవి:

నివారిత నిజభక్త పాపనిచయే

నిఖిలాగమవేద్య మహిమాతిశయే॥

చరణము(లు):

పావనయదుకుల భాగ్యదేవతే

పరమపురుష వాసుదేవ సహజాతే॥

భావుక ఫలదాయిని సుమమణిమాలిని

దేవాది సకలలోక పరిపాలిని॥

కోవిదహృదయ వికాసిని కల్యాణి

కాత్యాయని మహిషాసుర మర్దిని

దేవి శ్రీమజ్జయచామరాజేంద్ర కామితదాయిని॥

122. భైరవి - చతురశ్ర రూపక

పల్లవి:

శ్రీకేశవ మాం పాలయ

రాకేందుముఖ కృపాలయ॥

అనుపల్లవి:

లోకేశ నారద సుగేయ

సాకేతాధిపాఽప్రమేయ॥

చరణము(లు):

భూసురవర పరిపూజిత

వాసుదేవ శరణాగత

దాసజన మనోంబుజాత

వాసరేశ సుఖ్యాత॥

శాసిత ఖలదోషరహిత

భాసురమణి భూషణయుత

వాసవముఖదేవవినుత

కోసల నృపశేఖర సుత॥

123. బిలహరి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

శ్రీచాముండేశ్వరి పాలయమాం కృపాకరి శంకరి

శ్రితజనపాలిని మహాబలాద్రివాసిని

మహిషాసురమర్దిని॥

అనుపల్లవి:

వాచామగోచర మహిమవిరాజితే వరగుణభరితే

వాక్పతిముఖ సురవందితే వాసుదేవ సహజాతే॥

చరణము(లు):

రాకానిశాకర సన్నిభ వదనే రాజీవలోచనే

రమణీయ కుందరదనే రక్షిత భువనే మణిరశనే॥

మూకవాక్ప్రదానవిఖ్యాతే మునివరనుతిసుప్రీతే

శ్రీకరతారకమంత్రతోషితచిత్తే సదా నమస్తే॥

124. జయంతిశ్రీ - చతురశ్ర రూపక

పల్లవి:

శ్రీధర పాహి దయాకర

వేదసుగోచర గిరిధర॥

అనుపల్లవి:

యాదవవరదపరాత్పర

పాదనతామర సుఖకర॥

చరణము(లు):

భూసురాదిపాలనపర

వాసుదేవమురళీధర॥

భాసురమణిభూషణ నర

కాసురహర దామోదర॥

125. సరస్వతీ మనోహరి – మిశ్ర త్రిపుట

పల్లవి:

శ్రీపురందర గురువరం భావయేహం

శ్రీముఖచంద్ర చకోర సేవా చతురం

శ్రితకల్ప భూరుహం॥

అనుపల్లవి:

శ్రీపురుషోత్తమానుగ్రహ పాత్రం సుచరిత్రం

శ్రీమన్మధ్వ శాస్త్రబోధన తత్పరం

శ్రీశ సాక్షాత్కార సంతుష్టహృదయముదారం॥

చరణము(లు):

పరమ దయాసాగరం వర నారదావతారం

పరమాద్భుత కృత్య దర్శకం గానకలోద్ధారకం

వరగురు వ్యాసరాజ యతివర్య శిష్యాగ్రేసరం

పర వాసుదేవ హృన్మందిర ముపనిషత్సమాన

కీర్తన కర్తారం వారం వారం॥

126. కల్యాణి - చతురశ్ర రూపక

పల్లవి:

శ్రీమదాది త్యాగరాజ గురువరం నమామ్యహం॥

అనుపల్లవి:

భూమిజారమణ చరణ

కమలభజన ధురంధరం॥

చరణము(లు):

సకలలోక సంసేవిత సంగీత సాహిత్య

సారభరిత సులలితపద సమ్మేళన సంశోభిత॥

సంకీర్తన సురచన సముపార్జిత సత్కీర్తిం

సురమునివర కారుణ్య సంజాత సుజ్ఞానం॥

సామగానలోల వాసుదేవ హృదయ సుస్థితం

సుజన హృదయజలధిచంద్ర మమలవంశ సంజాతం॥

127. ఘరజు - చతురశ్ర త్రిపుట

పల్లవి:

శ్రీ మహాలక్ష్మీం భజేహం

శ్రితభక్తజనాభీష్ట ఫలదాం॥

అనుపల్లవి:

శ్రీమహావిష్ణు మోదదాయినీం

పద్మినీం పద్మమాలినీం॥

చరణము(లు):

క్షీరసాగర తనయాం సదయాం

సురాసురాది సంసేవ్యాం॥

శరణాగత పరిపోషణ నిరతాం

పరవాసుదేవార్చన రతాం॥

128. శంకరాభరణం-చతురశ్ర రూపక

పల్లవి:

శ్రీరమాదేవీ మామవతు సదా ముదా॥

అనుపల్లవి:

క్షీరసాగర కన్యకా ద్వారకేశనాయికా

సురుచిర మృగమదతిలకా పరిభృత బృందారకా

స్మరజనక కృపాపూర్ణ భక్త భాగ్యదాయికా॥

చరణము(లు):

పరమాద్భుతచరితా పరమానందభరితా

పారరహిత మహిమాన్వితా ఫాలనేత్రపూజితా॥

పరవాసుదేవదయితా పరాశరాది వందితా

వరగానతోషితా వరమంగళదేవతా॥

129. ఝాలవరాళి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

శ్రీరామచంద్రం భజరే మానస॥

అనుపల్లవి:

వీరాధివీరం సుచరిత్రం

ధీరరావణహరం దశరథరాజ కుమారం॥

చరణము(లు):

పరమపురుష వాసుదేవం పరిపూర్ణకామం

శరణాగతార్తిహరణ ధురీణం

సరసీరుహదళలోచనం

పరిపాలితాఖిల భువనం పవనతనయ

వందితచరణం॥

130. దేవగాంధారి – త్ర్యశ్ర రూపక

పల్లవి:

శ్రీవాసుదేవ – శ్రీకాంత మాం పాహి॥

అనుపల్లవి:

శ్రీవామనాద్యఖిల దివ్యావతార

దేవేశ దనుజహర దీనాళిమందార॥

చరణము(లు):

వారాశిశయన నారాయణానంత

నతభక్తసందోహ

ఘోరాఘుజాలహర శౌరే మురారే॥

131. రామప్రియ – త్ర్యశ్ర రూపక

పల్లవి:

శ్రీవాసుదేవ శ్రీరమణ మాం పాహి॥

అనుపల్లవి:

నవనీత దధిచోర నందగోపకుమార॥

చరణము(లు):

సరసీరుహానన వారినిధివరశయన

వరరూపజిత మదనకరిరాజశరణ

సురవినుత వరచరణ సురుచిరాభరణ॥

132. అఠాణ – మిశ్ర ఝంప

పల్లవి:

శ్రీసరస్వతీం భగవతీం భజత

శ్రితజన సకలాభీష్టదాయినీం సదా॥

అనుపల్లవి:

శ్రీసరోజ సంభవ దయితాం మహితాం

వాసవాదినుత వాసుదేవభక్తాం॥

చరణము(లు):

సనకాదిముని వరేణ్య సంస్తుతాం

కనకాంబర రత్నహార విభూషితాం॥

అనుపమ కరుణారస పరిపూర్ణాం

సులలిత కవితాదితోషిత స్వాంతాం॥

వనరుహనయనాం వారణగమనాం

నిరుపమవీణా పుస్తకాక్షమాలా సహితాం॥

133. ఉదయరవిచంద్రిక - చతురశ్ర త్రిపుట

పల్లవి:

శ్రీహరివల్లభే మాంపాహి

శ్రితభక్తసులభే సువర్ణాభే॥

అనుపల్లవి:

ఏహి మే సదనం సామోదం

దేహి మే ధనధాన్య సంపదం॥

చరణము(లు):

బ్రహ్మరుద్రాది పదదాయిని

బ్రహ్మాండ వ్యాపిని పద్మిని॥

బ్రహ్మజనని జగన్మోహిని

భావరాగాది తోషిణి॥

మహితకీర్తిశాలిని తవపదే రతిరస్తుమే మణిమాలిని

మారకజనక వాసుదేవ హృత్ఖేలిని మంగళప్రదాయిని॥

134. ఆభోగి - చతురశ్ర రూపక

పల్లవి: సంకర్షణ మాంపాలయ

పంకజనయన కృపాలయ॥

అనుపల్లవి:

పంకజభవ వినుత చరణ

లంకాధిపహరణ నిపుణ॥

చరణము(లు):

భాసురశర కార్ముకధర

శాసితఖర మఖ నిశిచర॥

కోసలన్నృప వరకుమార

వాసవాది పాలనపర॥

శ్రీసమేత పీతాంబర

దాసవర్య మంగళకర॥

భాసమాన మురళీధర

వాసుదేవ దామోదర॥

135. కల్యాణి – చతురశ్ర త్రిపుట

పల్లవి:

సతతం శ్రీవిష్ణుం ప్రణమామ్యహం

నతదేవజాతం క్షితిజార్చితవిగ్రహం॥

అనుపల్లవి:

హతరావణాది సకలరిపుజాలం

ధృతదివ్యరుచిర కౌస్తుభవనమాలం॥

చరణము(లు):

వాసరాధీశ విరాజమానం

వాసవాదిసుర సురసుసేవ్యమానం॥

భాసురేందు సంకాశ వదనం

వాసుదేవమంభోరుహ నయనం॥

137. బలహంస – చతురశ్ర త్రిపుట

పల్లవి:

సిగ్గులేదు నాకించుకైన జూడ

ఎగ్గులంతజేసి ఇంతనిన్ను వేడ॥

అనుపల్లవి:

దగ్గర నీవుండ దయవేడక

యగ్గలికమున జేసిన పనులను విను॥

చరణము(లు):

అన్యాయార్జనాసక్త చిత్తుడు

అన్యాన్న భోక్తాతిలోలుడు॥

ధన్యాత్ముడనుగాను బ్రోవమనగ

కన్నతండ్రి వాసుదేవ కృపానిధి॥

138. మేఘరంజి - చతురశ్ర త్రిపుట

పల్లవి:

స్మరభూమిసుతాధిపతిం సతతం

మరుదాత్మభవార్చిత మీశనుతం॥

అనుపల్లవి:

దరహాసయుతం కరుణాన్వితం

సరసీరుహలోచనశోభితం॥

చరణము(లు):

భాసమాన శరాసన బాణధరం

శాసితేంద్రతనూత మఘాళిహరం॥

భాసురాంగదమాశ్రిత కల్పతరుం

వాసుదేవ మినాన్వయరాజగురుం॥

139. శంకరాభరణం - చతురశ్ర త్రిపుట

పల్లవి:

స్మరరామచంద్రం స్మరసుందరం

స్మరవైరి మానసమందిరం॥

అనుపల్లవి:

శరచాపధరం నృపశేఖరం

ఖరరావణాద్యరిహరముదారం॥

చరణము(లు):

కరుణాకరం శ్రితమందారం

దురితౌఘహరం జగదీశ్వరం॥

సురభూసురాద్యభివందితం

పరవాసుదేవం సతతం॥

140. శంకరాభరణం - ఖండ త్రిపుట

పల్లవి:

హరిని భజించే భాగ్యము దొరకునేమి?

దొరకును దొరకును పరమభక్తులకు నిజముగ॥

అనుపల్లవి:

ధరణిజా మానసాంభోరుహ విభాకరుని

దశరథరాజేంద్ర సుకుమారుని ధర్మాత్ముని॥

చరణము(లు):

కరుణాసముద్రుని కల్యాణమూర్తిని

పరిపూర్ణకాముని పరవాసుదేవుని॥

తరణివంశాంబుధి చంద్రుని పరాత్పరుని

స్థిరముగ నమ్మినవారికి మోక్షమిచ్చే విభుని॥

141. కేదార - చతురశ్ర త్రిపుట

పల్లవి:

హరే పరిపాహిమాం నరహరే

కరాంబుజ ధృతగిరే శౌరే॥

అనుపల్లవి:

కరీంద్ర బలిధ్రువ వరదమురారే

సురేంద్ర వందితపద కంసారే॥

చరణము(లు):

శ్రీవాసుదేవ యాదవకులోద్భవ

దేవాదిదేవ మహానుభావ॥

జైవాతృకానన జీవేశకేశవ

సేవాధృతాఖిల దీనాళిబాంధవ॥